# ఉప్పు కళ్ళు

పాలడుగు వెంకటేశ్వర రావు




ఒకరోజు సాయంత్రం స్కూలు నుంచి ఇంటికి రాగానే మంగమ్మ మూర్తిని అడిగింది.

'ఏవిటి అలావున్నారు?' అని. మంగమ్మ మూర్తి ధర్మపత్ని.

'ఎలాగున్నాను?' అని ఎదురు ప్రశ్నయితే వేసాడుగాని మూర్తి సంతోషంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడని అతనికీ తెలుసు.

'అదే. కళ్ళు మెరుస్తున్నాయి! ఉబ్బు లింగళ్ళాగ వున్నారు!! సంతోషంతో తబ్బిబ్బవుతున్నట్టుగ వున్నారు' అని పాయింటు తీసింది మంగమ్మ. చివరికి 'నిజమే' అని ఒప్పుకున్నాడు మూర్తి.

'అదితెలుస్తూనే వుంది. కారణ మేమిటి? అని! 'ఏరియర్సు' గాని వచ్చిజేబు బరువయిందా?' అని మరలా ప్రశ్నించింది మంగమ్మ ఉత్సాహంగా.

'ఉహూ'అన్నాడు మూర్తి.

'అమ్మాయికి మంచిసంబంధం ఏమన్నా దొరికిందా?'

'ఊ హూ.'

'పోనీ; ఏవరయినా ఫ్రండు కార్డు'మీద నాల్గు కిలోల పంచదార దొరికి నట్టుం దను కుంటాను.'

'అదీకాదు' అన్నాడు మూర్తి,

అలాగ సవాలక్ష ప్రశ్నలు వేసి అతని ఆనందాన్కిగల కారణం తెల్సుకుని తనూ ఆనందిద్దామని ప్రయత్నించింది మంగమ్మ. కాని ప్రతిదానికీ ఉహూ, కాదు అనిసమాధానం చెప్పి ఆమెని నిరుత్సాహ పరచి ఆవేశం తెప్పించాడు మూర్తి.

'మరేమిటి నా పిండా కూడు? అదేదో చెప్పి తగలడ గూడదూ?' అని అరిచి నిష్ఠురించింది మంగమ్మ. చివరికి విషయం బయట పెట్టాడు మూర్తి, చిద్విలాసంగా.

'రాజమండ్రి నించి ఉత్తరం వచ్చింది' 'చాలాకాలమయింది. మిమ్మల్నందర్నీ చూడాలని పించింది. సోమవారం వస్తున్నాను' అని చంద్రం ఉత్తరం రాసాడు–' అని మూర్తి చెప్పగానే మొహం అదోక లాగ పెట్టుకుంది మంగమ్మ; బయటికయితే ఏమీ అనలేదుగాని అర్జంటుగా లోపలికి వెళ్ళిపోయి తన పనిలో చొరబడింది.

చొక్కా తీసి వంకీకి తగిలించి, మొహం కడుక్కుని, చిరుగుల బనీనుతోనే– విరిగిన

పడకకుర్చీలో జాగర్తగా కూర్చుని, పేపరు చదవటంలో మునిగి పోయాడు మూర్తి. కాసేపటికి అది అవతల పడేసి ఆలోచనలో పడ్డాడు.

–ఆమర్నాటి నుంచే తన ప్రయత్నంలో పడ్డాడు మూర్తి.

నెలాఖరు రోజులు.

చేతిలో పైసా లేదు.

మిత్రులందర్నీ అడిగేడు. తెల్సిన వాళ్ళందర్నీ సిగ్గు విడిచి అప్పుకోసం సాధేయ పడ్డాడు 'పాపం ఇదుగో' అని ఇచ్చిన వాడు ఒక్కడూ దొరకలేదు.

సుమారు పదేళ్ళయింది చంద్రాన్ని చూసి

ఈమధ్యలో రాక పోకలే లేవు!

ఇన్నాళ్ళ తర్వాత అభిమానం కొద్దీ చూసి పోదామని వస్తున్నాడు, చంద్రం. చేతిలో పైసా లేకుండా తమ్ముణ్ని ఆదరించి ఆలనా పాలనా ఎలాగ చూడటం!

నానా విధాల ప్రయత్నాలు చేసీ నిరుత్సాహ పడ్డాడు మూర్తి.

ఎంతో మధనపడి చివర్కి అలాగ అనుకుని ఆపని చేసాక గాని మూర్తి మనసు కుదుట పడలేదు.

అయితే- సోమవారంనాడు చంద్రం వస్తా డనగా ఆదివారంనాడు మంగమ్మ మూర్తిని అడగనే అడిగింది.

'ఏమండీ! మీచేతిని వుండే గడియారం ఏది?'

'ఉంది లేవే?'

'షాపులో రిపేరుకి ఇచ్చాను.'

'ఆబోడిగడియా రాన్కి రిపేర్సు కూడానా? ఎంత తగలెయ్యాలి?'

'మరేం చెయ్యమంటావు?'

'తీసి అవతల పారెయ్య లేకపోయారూ?'

'అంత పనే చేసాలే'

'అదేమిటి?!'

'పారెయ్య మన్నావుగా? నువ్వే అంటివి.'

'ఏదో అన్నానని నిజంగా పారేసారా?! ఇంతకీ అది ఏమయింది? నిజంగా రిపేరుకి ఇచ్చారా?'

ఆ గడియారం మూర్తికి వుద్యోగం వచ్చిన కొత్తలో భార్యాభర్తలు ఇద్దరూ వెళ్ళి ముచ్చటపడి కొనుక్కున్నది. దాని అప్పటి ఖరీదు నూటయాభై రోజూ ఎన్నుకున్నా ఏమనుకున్నా ఆ భార్యాభర్తలమధ్య అపేక్షలు ఇంకా అటువంటి వాటి రూపంలో నిల్చి వున్నాయి!

అందుకే మంగమ్మ కంగారుపడి ఆ గడి యారం ఏమయిందీ చెప్పమని రొక్కించింది మూర్తిని. అమ్మేశానని ఒప్పుకున్నాడు మూర్తి చివరికి.

దానిమీద దగ్ధ యోగం అయింది.

పిల్లల వీపులు మోగి ఆ రాత్రి భార్యా భర్తలు కోపంతో నిరాహారదీక్ష పూనారు. సోమవారం వుదయమే చిన్న సూట్కేసు పట్టుకొని చంద్రం దిగాడు.

చంద్రం ఇప్పుడు ఎర్రబడ్డాడు.

మనుపుదేలాడు.

ఉషారుగా వున్నాడు.

కులాసాగా కబుర్లు చెప్పాడు.

అన్నగారి పిల్లలకి స్వీట్సు తెచ్చి పంచాడు.

గడియారం అమ్మగా వచ్చిన డబ్బులో కొంత భార్య చేతికిచ్చాడు మూర్తి. లోపల ఏమనుకున్నా ఆ నాల్గురోజులూ మరిదికి బాగానే మర్యాదలు చేసింది మంగమ్మ అదే పదివేలని సంతృప్తిపడ్డాడు మూర్తి.

అన్నదమ్ములిద్దరూ ఆప్యాయంగా కలిసి తిరిగారు. తెల్సిన నల్గురికీ గొప్పగా తమ్ముణ్ని పరిచయం చేసాడు మూర్తి. ఖర్చు విషయంలో చంద్రం ఇప్పుడూ అంతే.

పిచ్చి ఖర్చు పెడతాడు! ఆ దురలవాటు వాణ్ని వదిలిపోనేలేదు.

వద్దు మొర్రో అన్నా వినకుండా – హోటల్కి తీసుకెళతాడు. ఇంటిల్లిపాదినీ సినిమాకని లాక్కువెళ్ళాడు. బజార్లో కనపడిన ప్రతిదీ కొన్నాడు. చేతికి ఎముక లేకుండా కర్చుచేసాడు.


రాజమండ్రి చంద్రం అత్తవారి వూరు, పదేళ్ళకితం పెళ్ళయి అతను అక్కడే స్థిర పడ్డాడు. ఇంకా పిల్లలు లేరట! ఏదో వ్యాపారం చేస్తున్నానంటాడు. బాగానే వున్నట్టుంది. తమకా, తలిదండ్రులిచ్చిన ఆస్తిపాస్తులు మిగిలిలేవు. ఉన్నకాస్త అప్పుడే అలాగ హారతి కర్పూరంలాగ హరించి పోయింది. పోయింది పోగా వున్న అన్నదమ్ము లిద్దరూ గుట్టుగా పరువుగా బ్రతుకు తున్నారు. అదేచాలు అన్న తృప్తి మూర్తికి.


ఇపుడు చంద్రానికి కాలునిల్చి స్థిరపడినం దుకు ఎంతో సంతోషమన్పించింది మూర్తికి.

చిన్నప్పుడు చంద్రం నానాయాతన పెట్టాడు.

బుద్ధిగా చదువుకోరా అంటే వినేవాడు కాదు. ఇంట్లో దొరికింది పట్టుకుపోయి బస్తీవెళ్ళి తగలేసి వచ్చేవాడు. అప్పులు చేసే వాడు. తల్లి మొత్తుకునేది. తను ఏమి చెయ్యటానికి తోచక బిగదీసుకుని వుండేవాడు ఇప్పుడే ఇలాగ తయారయిన వీడు ఏమయి పోతాడని తల్లి బెంగపెట్టుకొనేది. చివరికి ఆ బెంగతోనె తల్లి పోయింది. తండ్రి ఎప్పుడో పోయాడు.

చివరికి – ఇల్లు అమ్మేటప్పుడు తనతో



మ న వి
కొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు — సం.

డా॥ సి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్,



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య
రాష్ట్ర సయోగాగం సరమూ బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్ర స్ఖలనము శుక్లనష్టము,
సుఖరోగములకు మానసిక
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టు ద్వారాకూడా చికిత్సగలదు.

రావూ స్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ . 700.

WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు,పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూర్తి)
మీ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేద స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.

M/S. VICTORIA COMMERCIAL COY,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
(AMW/7/77)

74సం.గా అఖండ ప్రఖ్యాతిగాంచిన
నారసింహ లేహ్యం
రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కల్గించు వాజీకరము.
1డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.
పి. శి. ఏ. అండ్ కో.,
సెరిదేపి 523273 (ప్రకాశంజిల్లా)
క్యాటలాగు ఉచితము, కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.

# ఉప్పు కల్లు

తగాదా పెట్టుకున్నాడు చంద్రం. అందుకనే ఇన్నిరోజులూ సంబంధాలు లేవు. పోయింది పోగా అభిమానాలు కూడ అలాగ కరువయి పోయేయి.

జైలోయి కర్చులు పెడతాడని మరిది మీద చిన్నచూపు మంగమ్మకి.

ఎవరి పరిస్థితి ఎటువంటిదయినా ఎవరి 'దేహి' అని యాచించనే కూడదు. అప్పుడు ఆత్మాభిమానం దెబ్బతింటుంది. ఎదుటి వాడు బంధువైనా మిత్రుడయినా తిరస్కారం చూపిస్తాడు. ఆ దృష్టి లేదు చంద్రానికి.

తన కాళ్ళమీద తను నిలబడలేనివాడు కట్టుకున్నదాని ఎదుట కూడా పలచనై పోతాడు. కొంత వయస్సు మీదపడినాక ఇంకా ఇతర్ల మీద ఆధారపడాలనుకోవటం మనిషి అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంది తను ఆ సంగతి చెప్పాడనే చంద్రానికి తన మీద ద్వేషం,కసి

అభిమానానికీ ద్వేషానికీ గల సరిహద్దు రేఖ చాలా పలచనయినది. అందుకే అనుబంధాన్ని త్రెంచుకుని దూరమయిపోయాడు చంద్రం.

ఇది గతం.

బాధా పూరితమయిన తమ ఇరువురిచరిత్ర ఇన్నాళ్లకి తనని తను తెల్సుకున్నాడు చంద్రం. లోక వృత్తాన్ని అర్థంచేసుకున్నాడు పరువుగా గుట్టుగా తన బ్రతుకుని తను లాగుకొని వస్తున్నాడు. మరుగున పడిన అభిమానం జాగృతమవగా ప్రేమతో పరామర్శకి వచ్చాడు అంత దూరాన్నించి ఇప్పుడు.

అందుకే ఎంతో సంతోషించేడు మూర్తి. గుండె పొరలలోను అంతరాంతరాలలోను ఇన్నాళ్ళుగా అదే మూర్తి కోరుకున్నదీను. ఆ నాల్గు రోజులూ సర్దాగా గడిచాక—

అయిదోనాడు—

'నేను రేపుదయమే వెళ్తానన్నయ్యా' అన్నాడు చంద్రం.

'అదేమిటా! రాకరాక వచ్చావు. మరదలినీ తీసుకురాకపోతివి. ఉన్నట్టే లేదని మీవదిన ఒకటే ఇదిగా అంటుంది. తొందరేమి? మరి నాల్గు రోజులు పోయాక వెళ్లవచ్చులే' ఆప్యాయతతో అన్నాడు మూర్తి.

'టైము లేదన్నయ్యా ముందు గుడివాడ వెళ్ళాలి. అక్కడ మనవాళ్ళందర్నీ కూడా చూడాలి. సత్తిగాడు నాకోసం చూస్తూ వుంటాడు.'

'చూడవచ్చునులే.'

'పోనీ అక్కడ నాల్గురోజులుండి వెళ్ళేప్పుడు మరల వస్తాలే.'

'సరే అలాగే చెయ్యి.'

ఆ రాత్రి అన్నదమ్ములిద్దరూ ఆరుబయట ప్రక్క ప్రక్కన మంచాలు వేయించుకుని ఎన్నో కబురు చెప్పుకున్నారు. చిన్ననాటి సంగతులు పూర్తిగా తెలిసిన వాటిగురించి సంగతులూ మరెన్నో విషయాలు దొర్లి పోయాయి నిద్దరికి కంటికి కునుకు వచ్చేసరికి అర్ధరాత్రి దాటింది.

మర్నాడుదయమే చంద్రం ప్రయాణానికి సిద్ధమయ్యాడు.

మూర్తి మనసు బాధతో వూగిసలాడింది. అందర్కి చెప్పి వీధిలోకి వచ్చాడు చంద్రం. తమ్ముడ్ని అనుసరించాడు చంద్రం.

'అన్నయ్యా. మాట' గుసగుసలాడాడు చంద్రం.

'ఏంటా?' దగ్గరకి వెళ్ళాడు మూర్తి.

'జేబులో డబ్బులు లేవు. రెండొందలుంటే ఇవ్వు.'

గతుక్కుమన్నాడు మూర్తి. మనసులో తళతళ మెరుస్తున్న అద్దం భళ్ళున బద్దలయింది. సిగ్గుతో, అవమానంతో తలవంచుకున్నాడు, మూర్తి తనే.

గడియారం అమ్మగా వచ్చిన డబ్బులో, ఖర్చయింది అవగా ఇంకా ఓ వంద మిగిలి వుంది. అది తీసి చంద్రం చేతిలో పెట్టాడు మూర్తి.

'వస్తానన్నయ్యా' సంతోషంగా కదిలాడు చంద్రం.

'తమ్ముడూ మరల రావద్దులే. ఆటునించి అటే రాజమండ్రి వెళ్ళిపో జాగర్తగుంటాను' గిరుక్కున వెనుదిరిగాడు మూర్తి. అలాగ అన్నందుకు ఒకక్షణం ఆశ్చర్యంగా అన్నని చూసి సాగిపోయాడు చంద్రం.

కళ్ళలో పొంగిన కన్నీటిని తుడుచుకుంటూ లోపల్కి వచ్చాడు మూర్తి.

చంటిముండ గోలగోలగా ఏడుస్తోంది.

దాని వీపుమీద రాండోలు మోత మోగించింది మంగమ్మ.

అందుకు కారణం వుంది. పొయిమీంచి దించిన పాలగిన్నెలో తెలిసి తెలియక ఆకతాయితనంగా ఉప్పుకల్లు వేసింది చంటిది.

పొంగిన పాలన్నీ విరిగిపోయాయి!